









ధారూరు: నాగసమందర్‌లో వరలక్ష్మి పూజ చేస్తున్న మహిళలు

కీసర: చీర్యాల్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

తాండూరు: ప్రత్యేక అలంకరణలో వరలక్ష్మీ మాత

వరాలివ్వమ్మా వరలక్ష్మీ

వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల వ్యాప్తంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాలు సంస్కృతీ సంప్రదాయాన్ని చాటాయి. తెలుగింటి ఆడపడుచులకు సౌభాగ్యాన్ని, ఐశ్వర్యాన్ని ఇచ్చే పండుగైన వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఆలయాలలో మహిళలు పెద్ద సంఖ్యలో వ్రతాలు నిర్వహించారు. వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాలు, ఇళ్లను శోభాయమానంగా అలంకరించారు. ఏ ఇంట చూసిన శ్రావణ వరలక్ష్మీ శోభ, ఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరిసింది. దేవాలయాలతో పాటు ఇళ్లల్లో లక్ష్మీదేవిని ప్రతిష్ఠించి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు, వ్రతాలు చేశారు. తమ కుటుంబాలను చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. - ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, ఆగస్టు 8



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలి

» కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలకు బూత్ స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి ఏజెంట్లు ఎంతో అవసరమని, ఈ నెల 14లోపు ఏజెంట్ల నియామకాన్ని పూర్తి చేయాలన్నారు. 1200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకూడదనే నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వందేళ్లకు పైబడిన ఓటర్లను గుర్తించాలని, కుటుంబంలోని ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు. ఓటరు జాబితాలో సందేహాలుంటే ఎన్నికల రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రామిరెడ్డి పాల్గొన్నారు.


స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ స్వాతంత్ర్య వేడుకలను జయప్రదం చేయాలన్నారు. వేడుకలకు హాజరయ్యే అతిథికి పోలీసు గౌరవ వందనంతోపాటు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలకు, స్టాళ్ల ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, ఎం.సుధీర్, జిల్లా రెవెన్యూ అధికారి మంగీలాల్, అడిషనల్ ఎస్పీ మురళీధర్, ఆర్డీవో వాసుచంద్ర పాల్గొన్నారు.

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

7



కూరగాయలు అధరహో

ఏం కొనలేం..ఏం తినలేం!

కూరగాయల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. మార్కెట్‌లో ఏ కూరగాయ కొందామన్నా రూ.60కి పైనే పలుకున్నాయి. పచ్చిమిర్చి కిలో ఏకంగా రూ.100పైన కూర్చుంది. రూ.10 ఇస్తేగాని కొత్తిమీర కట్ట రానంటోంది. నెల క్రితం ధరలతో పోల్చితే దాదాపు కొన్ని కాయగూరల రేట్లు మూడింతలు పెరిగాయి. రూ.500 పట్టుకెళ్తే వారానికి సరిపోను రావడం లేదు. ఎడాపెడా పెరుగుతున్న రేట్లతో పేద, మధ్య తరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల కూరగాయల పంటలు 53,132 ఎకరాల్లో సాగవుతున్నాయి.

ధరలు ఇలా.. (రూ.లలో)

పచ్చిమిర్చి	100	కాకర	80		
బీరకాయలు	100	ఆలుగడ్డ	40		
టమాట	80	బీట్‌రూట్	60		
బీన్స్	80	కీర	40		
దొండ	80	కాలీఫ్లవర్	40	వంకాయ	60
చిక్కుడు	80	బెండ	60	గోకర	60





పరిగి/కొడంగల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి వచ్చిన కూరగాయలను నేరుగా దళారులు వేలం లెక్కన తక్కువ ధరకు తీసుకుని అధిక ధరలకు విక్రయించడంతో రోజు రోజుకూ కూరగాయల ధరలు పెరుగుతున్నాయి. నెల క్రితం బెండకాయలు కిలో రూ.30 ఉండగా, ఇప్పుడు రూ.60, ఆలుగడ్డ రూ.25 ఉంటే ఇప్పుడు రూ.40, దొండకాయ రూ.60 ఉంటే ఇప్పుడు రూ.80, వంకాయలు కిలో రూ.30 నుంచి రూ.60కి

మిగతా 8వ పేజీలో...



ఈ ధరలు ఎన్నడూ చూడలేదు

ఈ స్థాయిలో కూరగాయల ధరలను ఎన్నడూ చూడలేదు. కిలో టమాట రూ.80 అంటున్నారు. పచ్చిమిర్చి రూ.100, బీరకాయలు రూ.100 చెబుతున్నారు. కిలో కొనాల్సిన చోట అరకిలో, పావు కిలో కొనుక్కొని వెళ్లాల్సి వస్తోంది.

- బి.శైలజాబస్వరాజు, గృహిణి, పరిగి



కలెక్టర్‌తో మంగీలాల్

జిల్లా రెవెన్యూ అధికారిగా మంగీలాల్

వికారాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా మంగీలాల్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ ప్రతీక్‌జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. మంగీలాల్ హనుమకొండ జిల్లాకు డిప్యూటీ కలెక్టర్‌గా పని చేశారు. వికారాబాద్‌కు జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీపై వచ్చారు.

11న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

డీఎంహెచ్‌వో లలితాదేవి

వికారాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఈ నెల 11న నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి లలితాదేవి పేర్కొన్నారు. 1 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు గల 2,34,632 మంది పిల్లలకు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అల్బెండాజోల్ మాత్రలు వేయనున్నట్లు వెల్లడించారు. ఆ రోజు వేసుకోని వారికి ఆగస్టు 18న మాత్రలు వేస్తామన్నారు. నులి పురుగులు రక్తహీనత, ఎదుగుదల లోపం, చదువులో వెనుకబడే సమస్యలకు కారణమవుతాయన్నారు. మాత్రలు పిల్లలను ఆరోగ్యంగా చురుకుగా ఉంచుతాయని పేర్కొన్నారు. పరిశుభ్రత పాటించడం, ముఖ్యంగా భోజనం ముందు, మరుగుదొడ్డి తరువాత చేతులు కడుక్కోవడం ద్వారా ఈ సమస్యను నివారించవచ్చని తెలిపారు.



అలుగు పారుతున్న సర్పన్‌పల్లి ప్రాజెక్ట్



ఘట్‌కేసర్‌లో ప్రవహిస్తున్న ఎరిమల్లెవాగు



దోమ మండల కేంద్రంలో వర్షానికి కూలిన ఇల్లు

పోటెత్తిన వరద

ఘట్‌కేసర్/దోమ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీతోపాటు ఎగువన ఉన్న కీసర, కుషాయిగూడ తదితర ప్రాంతాల్లో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో ఘట్‌కేసర్‌లోని ఎరిమల్లెవాగుకు వరద ఉధృతి పెరిగింది. గంటపాటు కురిసిన భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శుక్రవారం వర్షం కురుస్తుందని ఎదురుచూసినప్పటికీ వాతావరణం ఎండగా ఉండటంతో జనాలకు ఉక్కపోత బాధ తప్పలేదు.

కూలిన ఇల్లు, విరిగిన చెట్లు

దోమ మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో గురువారం రాత్రి కురిసిన వర్షానికి దోమ గ్రామంలో ఓ ఇల్లు కూలింది. తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన దాసరి అంజయ్య ఇంటిపై చెట్టు విరిగిపడింది. పలు గ్రామాల్లో పత్తి పంటల్లో నీరు చేరడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. తిమ్మాయిపల్లి, ఊటుపల్లి గ్రామాల మధ్యరోడ్డుపై రాత్రి కూలిన చెట్లను శుక్రవారం మధ్యాహ్నం వరకు ఆయా శాఖల అధికారులు తొలగించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

రాఖీ సందడి

అన్నదమ్ముల, అక్కాచెల్లెళ్ల అన్యోన్యతకు చిహ్నం ఈ పండుగ. తోబుట్టువుల మధ్య ప్రత్యేకమైన బంధానికి ప్రతీక. రాఖీ పౌర్ణమి రోజు సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీ కట్టి, ఆశీర్వాదం పొందుతారు. నేడు రాఖీ పండుగ సందర్భంగా వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. అలాగే మిఠాయి షాప్‌లు రద్దీగా దర్శనమిస్తున్నాయి. ఏ రోడ్డులో చూసినా రాఖీ దుకాణాలే కనిపిస్తున్నాయి. వివిధ రాఖీలను అందుబాటులో ఉంచారు. పిల్లల కోసం వెరైటీ రాఖీలు అనేకం కనిపిస్తున్నాయి. చోటా భీమ్, హల్క్, డోరేమాన్, సూపర్‌మాన్, షింషాన్, మోటు పత్లు తదితర కార్టూన్ పాత్రలతో కూడిన రాఖీలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. కాగా, మహిళలు శుక్రవారం నుంచే సొంతూళ్ల బాట పట్టడంతో ఆర్టీసీ బస్సులు రద్దీగా మారాయి.

- పరిగి/తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి)



పరిగిలో రాఖీల విక్రయాలు ఇలా...



ఆవు పేడతో తయారు చేసిన రాఖీ

వైద్యాధికారికి మెమో జారీ

వికారాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): చెత్త కుప్పల్లో కంటి వెలుగు అద్దాలు అని శుక్రవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కొత్తగడి బస్తీ దవాఖాన వైద్యాధికారికి మెమో జారీ చేసినట్లు డీఎంహెచ్‌వో లలితాదేవి తెలిపారు. కంటి వెలుగు అద్దాలు పారవేసిన విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే జిల్లా ఆరోగ్య కార్యాలయ సిబ్బందిని పంపించి వాటిని సేకరించి కొత్తగడి పట్టణ ఆరోగ్య కేంద్రంలో అందజేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

శాస్త్రోక్తంగా కొండముచ్చుకు అంత్యక్రియలు

బషీరాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): చెట్టు పైనుంచి పడి మృతి చెందిన కొండముచ్చుకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు మండలంలోని పర్వత్‌పల్లి గ్రామస్తులు. శుక్రవారం గ్రామంలోని అంజనేయ దేవాలయం వద్ద చింతచెట్టు పైనుంచి కొండముచ్చు కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన గ్రామస్తులు దానికి స్నానం చేయించి వస్త్రం ధరింపజేశారు. హిందూ సంప్రదాయాలతో ట్రాక్టర్‌పై ఊరేగింపుగా తీసుకెళ్తుండగా అక్కడే ఉన్న దాని బిడ్డ ట్రాక్టర్ పైకి ఎక్కి తల్లి కళేబరాన్ని హత్తుకుంది. అలాగే అంత్యక్రియల వరకు వెళ్లింది. మనుషులు మానవత్వం, రక్త సంబంధాలు కోల్పోతున్న ఈ రోజుల్లో కొండముచ్చు బిడ్డ తీరుతో అంతా ఆలోచనలో పడ్డారు.



కొండముచ్చును అంత్యక్రియల కోసం తీసుకెళ్తుండగా తల్లిపై కూర్చున్న బిడ్డ

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC యాదగిరి 70 - సంతోష్‌నగర్ | SVC శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి

- ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
- ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి
- PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- PVR ఆర్.కె. - బంజారాహిల్స్
- PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR గలేరియా - పంజాగుట్ట
- PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
- PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
- PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
- PVR ఎస్‌ఎమ్‌ఆర్ మాల్ - మియాపూర్
- PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి
- PVR అట్రియమ్ - గచ్చిబౌలి
- PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
- NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
- NOX ఎం.పి మాల్ - కాచిగూడ
- NOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ
- NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
- NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
- Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి
- Cinépolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- Cinépolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
- Cinépolis టి.ఎస్.ఆర్ - కొంపల్లి
- ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
- ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
- సినీ ప్లానెట్ - కొంపల్లి
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
- ఏషియన్ రాధిక - కాప్రా
- ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
- ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- మిరాజ్ సినిమాస్ - బాలానగర్
- మిరాజ్ సినిమాస్ - చందానగర్
- సినీటౌన్ - మియాపూర్
- రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
- ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
- స్కైమాల్ - సనత్‌నగర్
- టివోలి - సికింద్రాబాద్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ART సినిమాస్ - ఎల్.బి.నగర్
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- షా షహెన్‌షా - చింతల్
- లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
- మూవీమ్యాక్స్ - మౌలాలి
- UK సినీప్లెక్స్ - నాచారం
- జె.పి.సినిమాస్ - చందానగర్
- అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

- కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
- వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ
- తారకరామ 70 ఎ/సి-కాచిగూడ
- విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి
- మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి
- శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
- మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట
- ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
- తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
- సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం
- రంగ 70ఎంఎం - జీడిమెట్ల
- సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
- జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం
- శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
- ఆరాధన 70 ఎ/సి - తార్నాక
- నర్తకి 70 ఎ/సి - అల్వాల్
- రాఘవేంద్ర 70 ఎ/సి - బిబినగర్
- వైజయంతి 70 ఎ/సి - నాచారం
- సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
- అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
- BR హైటెక్ - మాదాపూర్
- విజేత 70 ఎ/సి - బోరబండ
- శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
- గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
- వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
- శ్రీకృష్ణ 70 ఎ/సి - అలియాబాద్
- వెంకటసాయి 70 ఎంఎం - కీసర
- ముకుంద్ 70 - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 ఎ/సి - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 ఎ/సి - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి

- ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
- ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి
- PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- PVR ఆర్.కె. - బంజారాహిల్స్
- PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR గలేరియా - పంజాగుట్ట
- PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
- PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
- PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
- PVR ఎస్‌ఎమ్‌ఆర్ మాల్ - మియాపూర్
- PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి
- PVR అట్రియమ్ - గచ్చిబౌలి
- PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
- NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
- NOX ఎం.పి మాల్ - కాచిగూడ
- NOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ
- NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
- NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
- Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి
- Cinépolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
- Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
- Cinépolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
- Cinépolis టి.ఎస్.ఆర్ - కొంపల్లి
- ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
- ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
- సినీ ప్లానెట్ - కొంపల్లి
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
- ఏషియన్ రాధిక - కాప్రా
- ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
- ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
- మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
- మిరాజ్ సినిమాస్ - బాలానగర్
- మిరాజ్ సినిమాస్ - చందానగర్
- సినీటౌన్ - మియాపూర్
- రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
- ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
- స్కైమాల్ - సనత్‌నగర్
- టివోలి - సికింద్రాబాద్
- విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
- ART సినిమాస్ - ఎల్.బి.నగర్
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- షా షహెన్‌షా - చింతల్
- లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
- మూవీమ్యాక్స్ - మౌలాలి
- UK సినీప్లెక్స్ - నాచారం
- జె.పి.సినిమాస్ - చందానగర్
- అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

- రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
- వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
- రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
- తారకరామ 70 ఎ/సి-కాచిగూడ
- భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి
- అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి
- మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట
- అంజలి ఎ/సి - సికింద్రాబాద్
- తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
- భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
- సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
- గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
- శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
- రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
- సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
- శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
- ముకుంద్ 70 - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల

హిందీ వెర్షన్



సాయిరాజా 70 - ముషీరాబాద్

SVC యాదగిరి 70 ఎంఎం - సంతోష్‌నగర్
ముక్త 35 ఎంఎం - ఆబిడ్స్ | మెట్రో 70 ఎంఎం - బహదూర్‌పూర్

- ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
- ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి
- PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
- PVR ఆర్.కె. - బంజారాహిల్స్
- PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
- PVR గలేరియా - పంజాగుట్ట
- PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
- PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
- PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
- NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
- NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
- మంజీరామాల్ - కూకట్‌పల్లి
- సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
- మంత్రామాల్ - అత్తాపూర్
- డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
- టి.ఎస్.ఆర్ - కొంపల్లి
- ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
- ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
- మిరాజ్ సినిమాస్ - బాలానగర్
- మిరాజ్ సినిమాస్ - చందానగర్
- సినీటౌన్ - మియాపూర్
- రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
- ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
- స్కైమాల్ - సనత్‌నగర్
- ART సినిమాస్ - ఎల్.బి.నగర్
- శివగంగ - దిల్‌సుఖ్‌నగర్

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15,6.15,9.15

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,10.30 | టివోలి - సికింద్రాబాద్ 1.40,10.40 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,6.30

- ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.20,8.05
- ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.15,4.15
- సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.45pm
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.35,10.40
- ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm
- ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.40pm
- గలేరియా - పంజాగుట్ట 1.35,10.20
- ఐకాన్ - హైటెక్‌సిటీ 7.45pm
- పివిఆర్ - ఎర్రమంజిల్ 1.45pm
- పివిఆర్ - ముసారాంబాగ్ 1.20,7.15
- ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.45pm
- అట్రియమ్ - గచ్చిబౌలి 11.00pm
- ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 8.00pm
- జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.40pm
- ఎం.పి మాల్ - కాచిగూడ 4.15pm
- జిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.30pm
- నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.30pm
- అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00pm
- మంజీరామాల్ - కూకట్‌పల్లి 7.30pm
- సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.50,7.00
- మంత్రామాల్ - అత్తాపూర్ 7.30pm
- సుధా - శాలిబండ 5.25pm
- డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,3.55
- టిఎస్‌ఆర్ మాల్ - కొంపల్లి 12.00,11.10
- ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,4.25
- సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,7.30
- సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,7.30
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,7.35
- ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
- ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.40pm
- ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.15,10.30
- శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.20pm
- సినిమాస్ - బాలానగర్ 5.20pm
- సినిమాస్ - చందానగర్ 5.20pm
- సినీటౌన్ - మియాపూర్ 4.30pm
- రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30pm
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.30pm
- ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,5.00
- స్కైమాల్ - సనత్‌నగర్ 11.00,7.00
- ART సినిమాస్ - ఎల్.బి.నగర్ 1.25,7.15
- మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,7.15
- జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,7.30
- అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.15,9.15 | శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.30,9.30

- ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.30,2.20,5.10,8.05,10.55
- ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.25,1.10,4.15,7.10,7.30,10.25
- సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.15,4.30,7.40,10.55
- ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
- ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.45,1.45,7.50,11.05
- జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.15,4.30,7.45,10.50
- ఎం.పి మాల్ - కాచిగూడ 12.55,4.10,7.25,10.40
- జిఎస్‌ఎమ్ - మదీనగూడ 10.10,1.25,4.30,7.25,10.40
- ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.20,4.15,7.10,10.25
- ఏషియన్ ఎఆర్‌టి - వనస్థలిపురం 10.35,1.30,4.35,7.20,10.25
- ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,1.30,4.35,7.20,10.25
- సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,1.30,4.35,7.20,10.25
- రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.20,7.40,10.50
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,7.15,10.30
- ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,1.05,4.10,7.15,10.30
- స్కైమాల్ - సనత్‌నగర్ 2.00,7.30,10.00

సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా
నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30,11.15,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 7.30 am | సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00 am
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 8.00 am | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45 am

- మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.30
- శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 7.45,11.30,2.45,6.30,9.45
- తారకరామ 70 - కాచిగూడ 7.45am
- అర్జున్ 70 - కూకట్‌పల్లి 8.00am
- అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
- రంగ 70ఎంఎం - జీడిమెట్ల 8.00,11.00,2.00,6.00,9.15
- శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15
- సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 7.30 am
- భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 7.45 am
- గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 7.45 am
- శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 8.00 am
- శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 7.45 am
- జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 7.30 am
- రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 7.45 am
- వైజయంతి 70 ఎ/సి - నాచారం 8.00 am
- సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 7.45 am
- అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 8.00 am
- వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 7.45am
- తాళ్కూరి 70 ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
- BR హైటెక్ - మాదాపూర్ 7.45 am
- విజేత 70 ఎ/సి - బోరబండ 8.00 am
- సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 8.00 am
- ముకుంద్ 70 - మేడ్చల్ 7.45 am
- కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00 am
- విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 8.00 am
- ఇంద్రనాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 7.30 am
- మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 8.00 am
- సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 8.00 am
- ఈశ్వర్ 70 - అత్తాపూర్ 8.00 am
- సంగీత 70 - ఆర్.సి.పురం 8.00 am
- యాదగిరి 70 - సంతోష్‌నగర్ 8.00 am
- నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.30
- ఆరాధన 70 ఎ/సి - తార్నాక 8.00 am
- గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 8.00 am

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



జ్యోతి 70 ఎంఎం - ఆర్.సి.పురం 11.00am

- ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am
- ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00am
- పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15am
- ఎస్.ఎమ్.ఆర్ - మియాపూర్ 5.15pm
- జిఎస్‌ఎమ్ - మదీనగూడ 5.20pm
- నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35pm
- సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
- ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
- సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
- శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00pm
- సినిమాస్ - బాలానగర్ 1.50pm
- సినిమాస్ - చందానగర్ 5.00pm
- జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

శ్రీనివాస - కరీంనగర్ 1.15pm | ఉషా ప్రసాద్ - నిజామాబాద్ 11.11am

SRI LAKSHMI PICTURES 9885291789

విజయవంతమైన 3వ వారం



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

- కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
- తారకరామ 70 ఎ/సి-కాచిగూడ
- అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి
- ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్
- తాళ్కూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్
- సంఘ్వి 70ఎంఎం - వనస్థలిపురం
- గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
- శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
- ఈశ్వర్ 70 - అత్తాపూర్
- శివశక్తి 70 ఎంఎం - కాప్రా
- శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
- శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
- సాయిరంగ 70 - మియాపూర్
- ఆరాధన 70 ఎ/సి - తార్నాక
- వైజయంతి 70 ఎ/సి - నాచారం
- సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం
- అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
- BR హైటెక్ - మాదాపూర్
- విజేత 70 ఎ/సి - బోరబండ
- యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
- విమల్ 70 ఎ/సి - బాలానగర్
- శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
- లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
- శ్రీ కృష్ణ 70 ఎ/సి - అలియాబాద్
- జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్
- రాఘవేంద్ర 70 ఎ/సి - బిబినగర్
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట

GEETHA FILM DISTRIBUTERS



జెండావిష్కరణలో యూటీఎఫ్ నాయకులు

టీచర్ల ప్రమోషన్లలో పారదర్శకత పాటించాలి

వికారాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల ప్రమోషన్లలో అధికారులు పారదర్శకత పాటించాలని, అవకతవకలకు తావివ్వకుండా అర్హులకే ప్రమోషన్ కల్పించాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ అన్నారు. వికారాబాద్‌లో ఫెడరేషన్ 15వ ఆవిర్భావం సందర్భంగా జెండావిష్కరించారు. హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల ఖాళీల్లో ఎస్సీ, ఎస్టీలపోస్టులను జనరల్‌గా మారుస్తూ ఆ వర్గ టీచర్లకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు దేవయ్య, జాంప్లా, శివప్ప, బాలకృష్ణ, బాబు, శ్రీనివాస్, వీరయ్య, సంతోష్‌కుమార్, నరేందర్, వెంకటయ్య, విష్ణు వర్ధన్, వెంకటయ్య, భాస్కర్, శ్రీనివాస్, రెడ్యా పాల్గొన్నారు.



ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కాలె

ఢిల్లీలో సీఎంతో ఎమ్మెల్యేలు

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కలిశారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కలిసి తాండూరు విషయాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పరిగి, చేవెళ్ల ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీగౌడ్ ఉన్నారు.



కర్మాగారం వద్ద నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ కార్మికులు

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): కరన్‌కోట్‌లోని ప్రభుత్వ రంగ సీసీఐ ఫ్యాక్టరీలో విధుల నుంచి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కర్మాగారం గేటు వద్ద ఏఐటీయూసీ నాయకులు దస్తప్ప, తాహెర్ పాషా, కార్మికులతో నిరసన చేశారు. ప్యాకింగ్ ప్లాంట్ కాంట్రాక్టర్ కమల్‌పాండే కార్మికులను పట్టించుకోలవడం లేదన్నారు. ఆయన వెంటనే 97మందిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీసీఐ కర్మాగారంలో మ్యాన్‌పవర్‌ను తగ్గించేందుకు యత్నిస్తున్నారని అన్నారు. కొందరిని డ్యూటీలోకి తీసుకుని, కొందరిని పీఎఫ్ పేరిట ఇబ్బందులకు గురిచేయడం సరి కాదన్నారు. యాజమాన్యం న్యాయం చేయకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

అశ్లీల వీడియోలు షేర్ చేస్తే పోక్సో కేసు

మోమిన్‌పేట్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): అశ్లీల వీడియోలు, ఫొటోలు డౌన్‌లోడ్ చేసినా, ఇతరులకు షేర్ చేసినా అలాంటి వారిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని సీఐ వెంకట్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కొన్ని రోజులుగా కొందరు ఆన్‌లైన్, సోషల్ మీడియాల్లో మైనర్ల అశ్లీల వీడియోలను డౌన్లోడ్, షేర్ చేస్తున్నారన్నారు. ఇది పెద్ద నేరం అన్నారు. అలాంటి వారిపై పోక్సో యాక్ట్ కింద కఠిన చర్యలు తప్పవన్నారు. మోమిన్‌పేట్, మర్పల్లి, నవాబుపేట పోలీస్‌స్టేషన్లలో ఇప్పటికే కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మూడుచింతలపల్లి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సుల్లో భూముల సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆన్‌లైన్లో, మాన్యువల్‌గా దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీటీ సునిల్, ఆర్ఐ అన్వేశ్, సిబ్బంది పాల్గొన్నారు.



ఆగ్రోస్ కేంద్రం వద్ద గుమిగూడిన రైతులు

యూరియా కోసం రైతుల పాట్లు

మర్పల్లి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి):కురుస్తున్న వర్షాలతో పంటలకు వేసేందుకు యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం తెల్లవారుజామునే మర్పల్లిలోని ఆగ్రోస్ కేంద్రం వద్ద బారులుతీరారు. ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున యూరియా ఇస్తామని కేంద్ర నిర్వాహకుడు చెప్పడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సాయంత్రం వరకు పడిగాపులు కాసినా సగం మందికే యూరియా లభించింది. దుకాణదారు కొందరికి ఎక్కువ బస్తాలిచ్చాడని రైతులు ఆరోపించారు. అధికారులు స్పందించి కావాల్సిన రైతులందరికీ యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వైభవంగా ఉర్సే షరీఫ్ ఉత్సవాలు

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): తాండూరులో ముర్షద్ దర్గా ఉర్సే షరీఫ్ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం దీపోత్సవం, ఖవ్వాలి, గురువారం రాత్రి సందల్ వేడుకలను నిర్వహించారు. 79వ ఉర్సే షరీఫ్ ఉత్సవాలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామని, ఈ నెల 9 వరకు ఉత్సవాలు జరుగుతాయని ముతావలి అల్హాజ్ అబ్దుల్‌గని పాషా తెలిపారు. శుక్రవారం రాత్రి దీపోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు వచ్చి ప్రార్థనలు చేస్తున్నారు.

సత్తిరెడ్డి మృతిపట్ల ఎమ్మెల్యే సంతాపం

చేవెళ్ల, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): చేవెళ్ల పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు బండారు సత్తిరెడ్డి (60) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం తెల్లవారు జమునా ఆయన ఇంట్లోనే తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యాదయ్య పట్టణ కేంద్రంలోని న్యూ జర్నలిస్టు కాలనీలోని ఆయన నివాసానికి చేరుకుని మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. అనంతరం సత్తిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కార్యదర్శి రెడ్డిమోని యాదయ్యలతో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు.

సోదరసోదరీమణుల ఆప్యాయతకు ప్రతీక 'రాఖీ'

వికారాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): అన్నాచెల్లెల్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ మంజులరమేష్.. స్పీకర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్ మాట్లాడుతూ.. తన సోదరులు గొప్పగా ఉండాలని, తనకు అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ సోదరి కట్టే రక్షే ఈ రాఖీ అని అన్నారు. కష్టాలు, ఆపదల్లో సోదరులు తమకు రక్షణగా ఉండాలని అక్కాచెల్లెల్లు రాఖీ కడతారన్నారు. ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యం ఇస్తోందని, బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోందని ఉచిత కరెంట్, 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తోందన్నారు. ఆప్యాయత, అనురాగాలతో పండుగను జరుపుకోవాలని స్పీకర్ శుభాకాంక్షలు తెలిపారు.



స్పీకర్‌కు రాఖీ కడుతున్న మాజీ చైర్‌పర్సన్ మంజుల

మమతానురాగాలకు...

అన్నచెల్లెళ్ల అనుబంధానికి రాఖీ ప్రతీక అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్పీకర్‌కు వికారాబాద్ బ్రహ్మకుమారి మధు అక్కయ్య, బ్రహ్మకుమారిలు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాండూరు మీదుగా మైసూర్‌కు రైలు

తాండూరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): తాండూరు మీదుగా మైసూర్‌కు మరో ప్రత్యేక రైలు శుక్రవారం రాత్రి ప్రారంభమైంది. తాండూరు నుంచి కర్ణాటకను కలుపుతూ దక్షణ మధ్య రైల్వే శాఖ రైలును ప్రారంభించింది. రెండు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపడే ఈ రైలును దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ప్రారంభించారు. సికింద్రబాద్ - మైసూర్ ప్రత్యేక రైలుగా(నం.07033) పిలువబడే ఈ ట్రైను తాండూరు, వికారాబాద్, సేడం, యాద్గిర్, కృష్ణ, రాయచూరు, మంత్రాలయంరోడ్డు, ఆదోని, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగుళూర్ కంటోన్మెంట్, కేఎస్ఆర్ బెంగుళూరు, కేంగేరీ, మండ్య రైల్వే స్టేషన్లలో ఆగుతూ మైసూరుకు చేరుతుంది. ఈ నెల 29వ తేదీ వరకు ప్రతి శుక్ర, సోమవారాల్లో రాత్రి 10.10 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి తాండూరుకి అర్ధరాత్రి 12 గంటలకు చేరుకుంటుంది. మరుసటి రోజు మధ్యాహ్నం 4 గంటలకు మైసూరుకు చేరుకుంటుంది. మైసూరు రైల్వే స్టేషన్ నుంచి(నం.070347) ఈ ట్రైను ఈ నెల 9(శనివారం) ప్రారంభమవుతుంది. ఈ నెల 30 వరకు కొనసాగుతుంది. ప్రతి శని, మంగళ వారాల్లో మైసూరు నుంచి సాయంత్రం 5గంటల 20 నిమిషాలకు బయలుదేరి తాండూరు స్టేషన్‌కు చేరుకుంటుంది. మరుసటి రోజు 11 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుందని రైల్వే శాఖ అధికారులు తెలిపారు. బెంగుళూరు, మైసూర్ వెళ్లేందుకు తాండూరు, వికారాబాద్ ప్రజలకు ఈ రైలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

రక్షా బంధన్.. సోదర జగతికి అందం

షాద్‌నగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాఖీ పౌర్ణమి వచ్చిందంటే చాలు అక్కా తమ్ముడు.. అన్నా చెల్లెళ్ల హడావిడి వేరుగా ఉంటుంది. ఎక్కడ ఉన్నా సోదరులకు రాఖీ కట్టేందుకు అక్కా చెల్లెళ్లు పరుగున వచ్చేస్తారు. కేవలం రక్తం పంచుకుపుట్టిన సోదరుల మధ్య మాత్రమే కాదు.. సోదర భావం ఉన్న ప్రతీఒక్కరి మధ్య కులమతాలకతీతంగా ఈ రక్షాబంధన్ కలుపుతుంది. పురాణ ఇతిహాసాల్లో సంతోషిమాత కథ, చారిత్రక ఘట్టాలలో ఛత్రపతి శివాజి కథ.. ఇలా ఎన్నో కథలు రాఖీ పౌర్ణమి గొప్పతనాన్ని చాటుతాయి.

మతాలకతీతంగా..



షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఆదిత్య, హైదరాబాద్‌కు చెందిన ఎండీ సనాసుహానలది మతాలను దాటిన సోదర బంధం. చిన్నతనంలో ఒకేచోట ఉండి అక్కా తమ్ముళ్లలా పెరిగిన ఈ ఇద్దరు నేటికి తన సోదర బంధాన్ని కొనసాగిస్తున్నారు. చిన్నప్పటినుంచి తమ్ముడిగా భావించే ఆదిత్యకు రాఖీ కట్టే సనా ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడింది. కాని ప్రతీ సంవత్సరం రాఖీ పౌర్ణమి రోజు మాత్రం షాద్‌నగర్‌కు వచ్చి ఆదిత్యకు రాఖీ కడుతుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన ఆదిత్య కూడా సనాకు కానుకలు ఇచ్చి గౌరవిస్తుంటాడు.

అందరూ సోదర సమానమే..

తనకు అన్నా తమ్ముళ్లు ఎవరూ లేరు. అలా అని నేను ఎప్పుడూ బాధపడలేదు. తన గ్రామంలో ఉన్నవారందరూ తనకు సోదర సమానులే.. ప్రతి సంవత్సరం రాఖీ పండుగ రోజున ఎంతోమంది సోదరులు తన వద్దకు వచ్చి రాఖీ కట్టించుకుంటారు. తాను కూడా తన బంధువుల ఇంటికి వెళ్లి తన సోదర



వరుస అయిన వారందరికీ రాఖీ కడుతాను. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజాప్రతినిధులందరికీ రాఖీ కడుతుంటాను. రాఖీ పండుగ ఎంతో మంది అన్నాతమ్ముళ్లను పరిచయం చేస్తుంది.

- మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి



ఆవు పేడతో చేసిన రాఖీలు

ఆవుపేడ రాఖీలు.. స్థానికుల నుంచి ఆదరణ

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): అన్నాచెల్లెల్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ రానురాను పాశ్చాత్య పోకడలు సంతరించుకుంటోంది. రసాయనాలతో చేసిన రాఖీలు కాకుండా పర్యావరణ హిత రాఖీల తయారీకి 'దీర్ఘాయుష్షు' అనే సంస్థ సహజసిద్ధ రాఖీలకు ప్రాధాన్యం ఇస్తోంది. తాండూరు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కొట్రిక విజయలక్ష్మి పరిగి ప్రాంతానికి చెందిన శివరామ్‌కృష్ణచారి సహకారంతో ఆవు పేడ, గో మూత్రంతో చేసిన రాఖీలను అందుబాటులో తెచ్చారు. ఆవు పేడ రాఖీలకు ఆదరణ లభిస్తోంది.

చిలుకవాగు డ్రెయిన్ రూట్ చేంజ్

» రైతులు, ప్లాట్ల యజమానుల అభ్యంతరం

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): రూ.16కోట్లతో చేపడుతున్న చిలుక వాగు ప్రక్షాళన పనులు రోజుకోమలుపు తిరుగుతున్నాయి. శుక్రవారం చిలుక వాగు డ్రెయిన్ రూట్‌లో అధికారులు మార్పు చేశారు. దీంతో కొత్తసమస్య రూపం దాల్చింది. ఇళ్ల ప్లాట్లు, పొలాల నుంచి డ్రెయిన్ నిర్మాణానికి పూనుకోవడంతో రైతులు, ప్లాట్ల యజమానులు అడ్డుకున్నారు. కాంట్రాక్టర్ సాయిపూర్ ప్రాంత శివారు నుంచి హైదరాబాద్ రోడ్డులో పనులుచేస్తుండగా ఇంతకు ముందు రూపొందించిన రూట్‌ను ఎలా మారుస్తారని కమిషనర్‌తో వాదించారు. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా నిర్మిస్తామని అధికారి సముదాయించారు. రూట్ మార్చి నిర్మిస్తున్న రోడ్డు 13ఫీట్లే ఉందని, 10ఫీట్లకుపైగా డ్రెయిన్‌ను నిర్మిస్తే రోడ్డు కుచించుకుపోయి రాకపోకలకు ఇబ్బందవుతుందని రైతులన్నారు.ఆర్వీఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి చేరుకొనిపనులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. ఎవరికీ ఇబ్బందుల్లేకుండా పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. వారితో ఏఈ ఖాజా హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు బంటు వేణుగోపాల్, విష్ణు, వికాస్‌జోషి, పోలీసులు ఉన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ విక్రంసింహారెడ్డి



సరుకులు పంపిణీ చేసిన జగదీశ్వర్‌రెడ్డి

పేదలకు సరుకుల పంపిణీ

కొడంగల్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ మాజీచైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కొడంగల్‌లోని మహదేవ శివాలయం ఆవరణలో సరుకులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. తమ నాయకుడు తిరుపతిరెడ్డి ఇలాంటి జన్మదినాలను మరెన్నో జరుపుకుంటూ ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

రోగాల నివారణపై అవగాహన కల్పించాలి

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం దృష్ట్యా రోగాలు రాకుండా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని తాండూరు మెడికల్ ఆఫీసర్ గిరిధర్ చెప్పారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ విక్రంసింహారెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో అపరిశుభ్రత లేకుండా చూడాలని జవాన్లకు సూచించారు. వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ గిరిధర్

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

శంకర్‌పల్లి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటాలని బీజేపీ మండలాధ్యక్షురాలు లీలావతి భయానంద్ ధీమా అన్నారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు దయాకర్‌రెడ్డి అధ్యక్షతన శంకర్‌పల్లి పట్టణంలో శుక్రవారం మండల, పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. మండల ఉపాధ్యక్షులుగా రఘుపతిరెడ్డి, యాదయ్య, సత్యనారాయణరెడ్డి, లావణ్య, ప్రధాన కార్యదర్శులుగా నర్సింలు, ప్రతాప్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులుగా రామ్‌మోహన్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీదేవి, ప్రవీణ్ దేవ, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, ప్రవీణ్ యాదవ్, కార్యదర్శిగా పండిత్‌రావు, కోశాధికారిగా విశ్వనాథంలు ఎంపికయ్యారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములుగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, వాసుదేవ్ తదితరులున్నారు.

ఘనంగా శివరామాంజనేయస్వామి
ఆలయ వార్షికోత్సవం



ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, తదితరులు

నందిగామ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధి పృథ్వీ కాలనీలోని శివరామాంజనేయ ఆలయం మొదటి వార్షిక వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గణపతిపూజ, హోమం, నవగ్రహ, ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ ఈట గణేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, విక్రమ్‌శర్మ, తుమ్మల నర్సింలు, జగన్ ఇతర నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను మరవొద్దు

తాండూరు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): సనాతన సంప్రదాయాలను ప్రతీ ఒక్కరు పాటించాలని, వాటిని మరవొద్దని ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పరిమళరవీందర్ ఇంట్లో నిర్వహించిన వరలక్ష్మీ పూజలో ఆయన పాల్గొన్నారు. మహిళలు ఎంతో ఇష్టంగా చేసుకునే పండుగ వరలక్ష్మీ వ్రతం అని అన్నారు. కాలం ఎంత మారినా, మనం ఎంత ఆధునిక టెక్నాలజీకి అలవాటు పడినా ధార్మిక కార్యక్రమాలను తప్పక ఆచరించాలని కోరారు. ఆయనతో కాంగ్రెస్ పీసీసీ నాయకుడు కె.పురుషోత్తం రావు, కేశవరావు, కె.నగేష్, ఎం.జనార్ధన్‌రెడ్డి, భగవాన్ ఉన్నారు.



వరలక్ష్మీ వ్రతంలో ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి

వధూవరులను ఆశీర్వదించిన మహేందర్‌రెడ్డి

యాలాల: నాగసముందర్‌కు చెందిన ఈడ్గి పద్మ, వెంకటయ్యగౌడ్ దంపతుల కుమార్తె వివాహం రెండు రోజుల క్రితం జరిగింది. శుక్రవారం చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి వెంకటయ్యగౌడ్ ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, పర్వతరెడ్డి, భాస్కర్‌చారి, బషీర్, వెంకటయ్యగౌడ్, సాయినాథ్‌గౌడ్ ఉన్నారు.



రైతులకు సూచనలు ఇస్తున్న ఏడీఏ శోభారాణి

ఎరువుల అధిక వినియోగంతో భూసారం తగ్గుముఖం : ఏడీఏ

ఆమనగల్లు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): మోతాదుకు మించి ఎరువులు వినియోగించడం వల్ల పంట ఖర్చు పెరగడంతోపాటు భూసారం దెబ్బతింటుందని వ్యవసాయశాఖ ఏడీఏ శోభారాణి అన్నారు. ఆమనగల్లు వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లో శుక్రవారం ఏడీఏ పర్యటించారు. రైతులు సాగుచేసిన పత్తి, మొక్కజొన్న వరి కంది పంటలను పరిశీలించారు. రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చీడ పీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఏవోలు కవిత, శ్రీనివాస్‌గౌడ్, రేణుకా చక్రవర్తి, అరుణకుమారి, ఏఈవోలు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేసే వరకూ పోరాడుతాం

» పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకూ పీఆర్‌టీయూ పోరాటం కొనసాగిస్తుందని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్‌రెడ్డి అన్నారు. సెప్టెంబరు ఒకటిన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని కేజీబీవీ, జిల్లా పరిషత్ బాలుర, బస్టాండ్ ఉన్నత పాఠశాలలను శుక్రవారం మహేందర్‌రెడ్డి సందర్శించారు. పీఆర్టీయూ-2025 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ యూనియన్ నాయకులతో కలిసి ప్రారంభించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు రాఘవేందర్, మల్లేశ్వర్, పద్మ, ఎంఈవో పాండు, చందర్, సహావర్, నల్‌రాజ్, భాస్కర్‌రావు, ఎస్‌వో పద్మ, సీఆర్టీలు ఉన్నారు.

శంకర్‌పల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి



ప్రముఖ సినీనటుడు సునీల్

శంకర్‌పల్లి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రముఖ సినీనటుడు, కమెడియన్ సునీల్ సోషల్ మీడియా ద్వారా పట్టణ ప్రజలకు శుక్రవారం పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 100 రోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులను ఆయన గుర్తుచేశారు. తెలంగాణ మున్సిపల్ శాఖ మార్పు-అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ముందుకు వెళ్తూ.. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందన్నారు. అవకాశం ఉన్నచోట విరివిగా మొక్కలు నాటాలని కోరారు. స్వచ్ఛ తెలంగాణ-స్వచ్ఛ శంకర్‌పల్లికై ప్రతీఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

పాడిపశువులను శాస్త్రీయ పద్ధతిలో పెంచాలి



గున్‌గల్‌లో మాట్లాడుతున్న కొండల్‌రెడ్డి

యాచారం, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): పాడిపశువుల పెంపకంలో రైతులు పురాతన పద్ధతులకు స్వస్తిచెప్పి శాస్త్రీయ పద్ధతిలో పెంపకం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించాలని పీవీ నర్సింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ కొండల్‌రెడ్డి సూచించారు. శుక్రవారం యాచారం మండలం గున్‌గల్‌లో పాడిపశువుల పెంపకంపై మహిళా రైతులకు ఆయన అవగాహన కల్పించారు. పాడి ఉత్పత్తులపై రైతులు ప్రధానంగా దృష్టిసారిస్తే ఆర్థిక ఇబ్బందులు తీర్చుకోవడం ఎంతో సులువన్నారు. డాక్టర్ రత్నాకర్, డాక్టర్ శశికుమార్, డాక్టర్ సాహిత్యరాణి, మండల వ్యవసాయాధికారి రవినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును ఆక్రమిస్తే కఠిన చర్యలు

మొయినాబాద్ రూరల్, ఆగస్టు 8(ఆంధ్యజ్యోతి): హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న స్థలాన్ని కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మొయిజుద్దీన్ హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో గల హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిని ఆక్రమిస్తూ కొందరు వ్యాపారస్థులు నిర్మాణాలను చేపడుతుండగా కమిషనర్, చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ వెంకటేశంలు శుక్రవారం సిబ్బందితో కలిసి వెళ్లి నిర్మాణాలను తొలగించారు. మున్సిపల్ సెక్షన్‌వార్డు అధికారులు వెంకటేశ్వర్‌రెడ్డి, సంధ్య, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పొరపాట్లు సరిచేసి..
కుల ధ్రువీకరణ పత్రం అందజేత

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



కొత్తగా జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం

కేశంపేట, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఎనిమిదేళ్ల క్రితం తనకు ఎస్టీగా జారీ చేసిన కులధ్రువీకరణ పత్రాన్ని తాజాగా మీ సేవ కేంద్రంలో ప్రింట్ తీసుకొని చూడగా అందులో బీసీ అని ఉండడంతో ఖంగుతిన్న కేశంపేట మండలం వేముల నర్వ గ్రామానికి చెందిన జర్పుల శ్రీహరి అనే యువకుని ఆవేదనను 'ఎస్టీ యువకుడిని బీసీ అని చెబుతూ' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించింది. ఈమేరకు కేశంపేట తహసీల్దార్ ఆజంఅలీ స్పందించారు. కుల ధ్రువీకరణ పత్రంలో వచ్చిన పొరపాటును టెక్నికల్ డిపార్ట్‌మెంట్ దృష్టికి తీసుకుపోయారు. వారు వెంటనే పొరపాటును సరిచేశారు. దీంతో ఆ యువకుడు శుక్రవారం మీ సేవ కేంద్రంలో ప్రింట్ తీసుకోగా.. పొరపాట్లు లేని కులధ్రువీకరణ చేతికొచ్చింది.



ఘట్‌కేసర్: బొక్కోనిగూడలో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ సంగీత, మహిళలు



పెద్దేముల్‌లో వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళలు



ధారూరులో భక్తుల పూజలు



కీసర రూరల్: నాగారంలో కొలువైన అమ్మవారు

వరలక్ష్మీ నమోస్తుతే

● ఘనంగా వ్రతాలు, నోములు

వరాలిచ్చే తల్లి వరలక్ష్మీదేవి వ్రతాన్ని మహిళలు వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో భక్తిశ్రద్ధలతో ఆచరించారు. శ్రావణమాస రెండో శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించటం ఆనవాయితీ. ఇళ్లల్లో అమ్మ వారిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. తోటి మహిళలకు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ప్రత్యేక వంటకాలు చేసుకొని ఆచరించారు.



కొడంగల్ రూరల్: టేకుల్‌కోడ్‌లో వరలక్ష్మీ వ్రతంలో మహిళలు



శామీర్‌పేటలో వరలక్ష్మీ పూజలు నిర్వహిస్తున్న మహిళలు



కీసరగుట్టలో వరలక్ష్మీ వ్రతాలు



తాండూరు: గాంధీనగర్‌లో వాయినాలిస్తున్న మహిళలు



మోమిన్‌పేట్: వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

విద్యార్థులకు నాణ్యమైన భోజనమందించాలి



విద్యార్థులతో భోజనం చేస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్‌చౌదరి

కొడంగల్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని వికారాబాద్ అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్‌చౌదరి అన్నారు. శుక్రవారం సాయంత్రం కొడంగల్‌లోని పూలే గురుకులాన్ని తనిఖీ చేశారు. భోజనం, వంట గదిని పరిశీలించారు. భోజనంలో నాణ్యతను పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయనతో ప్రిన్సిపాల్ నగేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నర్సరీని సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్

పూడూరు: పరిగి మండలం రంగంపల్లి నర్సరీని అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్‌చౌదరి, డీఆర్‌డీవో ఎ.శ్రీనివాస్ సందర్శించారు. నర్సరీని తనిఖీ చేసి కూలీలతో మాట్లాడారు. శ్మశాన వాటికలో మొక్కలు నాటారు. వారితో ఎంపీడీవో ఎం.ఎ.కరీం, ఈసీ ఇలియాస్, టీఏలు సుశీల్‌కుమార్, గిరిధర్‌రెడ్డి,పీఎస్ రాంచంద్రయ్యగౌడ్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట్, ఆగస్టు8(ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంకిమెట్లలో బీఆర్‌ఎస్ నాయకుడు మల్లేశ్‌గౌడ్ తండ్రి చెన్నయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి శుక్రవారం గ్రామానికి చేరుకొని మల్లేశ్‌గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పార్టీ నాయకుడు దస్తయ్య ఆరోగ్య పరిస్థితిపై తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ తిరపతయ్య, శివ, భాస్కర్, రాజు, మహేశ్, సురేశ్, నెహ్రూనాయక్, నాని, శంకర్ తదితరులు ఉన్నారు.

కూరగాయలు అధరహో

(ఐదో పేజీ తరువాయి)

చేరుకుంది. పచ్చిమిర్చి రూ.60 నుంచి రూ.100కి చేరింది. కొడంగల్‌లో రూ.120 పలికింది. కూరగాయలు కొనలేకపోతున్నామని, వీటి ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. మొన్నటి వరకు వర్షాల్లేక దిగుబడి తగ్గి ధరలు పెరుగుతున్నాయి.

రైతులను ప్రోత్సహించాలి



కూరగాయలు సాగు చేసే రైతులను ప్రోత్సహించాలి. చీడపీడల కారణంగా దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతోంది. అధికారులు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వాలి. ప్రస్తుతం ధరలు పెరిగినా నష్టాలొస్తున్నాయి.

- భగవంత్‌రెడ్డి, రైతు, బాసుపల్లి, దోమ మండలం



ప్రభుత్వం రేట్లను నియంత్రించాలి

పెరుగుతున్న కూరగాయలు, నిత్యావసర ధరలతో సామాన్య ప్రజలపై భారం పడుతోంది. పెరిగిన ధరలతో నాలుగైదు రోజులకు కాకుండా రోజువారీగా కూరగాయలు కొంటున్నాం. ప్రభుత్వాలు కూరగాయలు, నిత్యావసర ధరలను నియంత్రించాలి.

- ఇందనూర్ బషీర్, కొడంగల్

పండుగ సాయన్న జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి



వికారాబాద్‌లో పండుగ సాయన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

వికారాబాద్/దుద్యాల/మర్పల్లి/ధారూరు/తాండూరు/కులకచర్ల/కొడంగల్/బొంరాస్‌పేట్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని వికారాబాద్ ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని శివరాంనగర్ కాలనీలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగల సాయన్న జయంతి వేడుకలు నిర్వహించారు. సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బి.లక్ష్మణ్, శ్రీనివాస్, గోపాల్, నాగయ్య, జి.లక్ష్మణ్, శేఖర్, నర్సిములు, అంజన్న, మల్లేశం, మహేందర్, యాదయ్య, రంగరాజు, ఎల్లయ్య పాల్గొన్నారు. దుద్యాలలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచి అన్యాయాలను ఎదురించి, పేదల పక్షాన నిలిచిన మహనీయుడు పండగసాయన్న అని కొనియాడారు. రాబిన్ హుడ్, బహుజన బంధువు అన్నారు. మెరుగు సంజీవ్, మడిగె శ్రీనివాస్, సత్యనారాయన, బిచ్చప్ప, రాములు, జయరాములు, బసప్ప, శ్రీకాంత్, లాలప్ప పాల్గొన్నారు. మర్పల్లిలో పండగ సాయన్న చిత్రపటానికి ముదిరాజ్ సంఘ నాయకులు నివాళులు అర్పించారు. నాయకులు, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మధుకర్, శ్రీనివాస్, రవి, మల్లేశం, రాములు, రమేశ్, గోపాల్, యాదగిరి, రాము, రంజిత్, సుధాకర్, వెంకటేశ్, అంజయ్య, ప్రకాశ్ పాల్గొన్నారు. ధారూరులో ముదిరాజ్ సం ఘం ఆధ్వర్యంలో పండుగల సాయన్న జయంతి ని నిర్వహించారు. నాయకులు వెంకటయ్య, అశోక్, అంజయ్య, తిరుపతయ్య, మల్లేశం, రాజేశ్వర్ పాల్గొన్నారు. పాలమూరు ముద్దుబిడ్డ పండగ సాయన్న 132వ జయంతిని తాండూరులోని బీఎస్పీ కార్యాలయంలో జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, తలారి నరేందర్, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సాయి, కుల సంఘం తాండూరు అసెంబ్లీ అధ్యక్షులు జగన్, పాండు, యాదయ్య, పాల్గొన్నారు. పెత్తందార్ల వ్యవస్థ నిర్మూలన ఉద్యమధీరుడు పండుగల సాయన్న అని నాయకులు అన్నారు. కులకచర్ల మండలం కుసుమసముద్రంలో జయంతి వేడుక నిర్వహించారు. కొడంగల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండగ సాయన్న జయంతిని నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తాలో కూర వెంకటయ్య, టి.శేఖర్, హనుమంతు, శేఖర్ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేశారు. బొంరాస్‌పేట్‌లోని భూలక్ష్మమ్మ చౌరస్తాలో ముదిరాజ్ నాయకులు సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కోట్ల యాదగిరి, తిరపతయ్య, అనంతయ్య, నర్సిములునాయుడు, బస్వరాజ్, నర్సయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



దుద్యాలలో సాయన్న జయంతి వేడుకలో ముదిరాజ్‌లు



కులకచర్ల: కుసుమ సముద్రంలో పండుగ సాయన్న జయంతిలో గ్రామస్తులు



కొడంగల్‌లో సాయన్న జయంతిలో ముదిరాజ్ సంఘం నాయకులు



తాండూరు: పండగ సాయన్నకు నివాళులు అర్పిస్తున్న బహుజన సమాజ్ పార్టీ నాయకులు

ఘనంగా తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు



కొడంగల్‌లో తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలో నాయకులు

కొడంగల్/బొంరాస్‌పేట్/దుద్యాల/దౌల్తాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కొడంగల్‌లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. తిరుపతిరెడ్డి ఉన్నత పదవులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు అంబయ్యగౌడ్, నయీమ్, కృష్ణంరాజు, దాము తదితరులు పాల్గొన్నారు. బొంరాస్‌పేట్‌లోని భూ లక్ష్మమ్మ చౌరస్తాలో తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్‌చేసి ప్రజలకు పంచారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, నాయకులు నర్సిములుగౌడ్, వెంకట్రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, దేశ్యనాయక్, మల్లికార్జున్ పాల్గొన్నారు. దుద్యాల, హకీంపేట్ గ్రామాల్లో తిరుపతిరెడ్డి జన్మనాన్ని నిర్వహించారు. కేక్ కట్‌చేసి ప్రజలకు పంచారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ వేణుగోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్, సంజీవరెడ్డి, ఖాజా, ఎల్లప్ప, జయరాములు, బిచ్చప్ప, రాములు, కృష్ణ, సంజీవ్, ఖలీల్‌పాషా, సత్యనారాయణ పాల్గొన్నారు. తిరుపతిరెడ్డి జన్మదినం సందర్భంగా దౌల్తాబాద్‌లో కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రావ్, కోటం రాములు, వీరన్న, హనుమంతు, మహిపాల్ పాల్గొన్నారు.



దౌల్తాబాద్‌లో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పరిగి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి):తడి,పొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇంటి ముందుకి వచ్చే చెత్తబండిలోనే వేయాలని పరిగి మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య సూచించారు. శుక్రవారం సుల్తాన్‌నగర్, ఎర్రగడ్డపల్లిలో చెత్త సేకరణ, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఇళ్ల పరిసరాల్లో చెత్తను వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను ఎక్కడ బడితే అక్కడ పారేస్తే జరిమానా విధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ దశరథం, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీ ముందు విద్యార్థినుల తల్లిదండ్రుల పడిగాపులు

దోమ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): దోమలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నుంచి విద్యార్థులను తీసుకువెళ్లేందుకు వెళ్లిన తల్లిదండ్రులు శుక్రవారం మధ్యాహ్నం వరకు పడిగాపులు కాశారు. శుక్రవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా విద్యార్థులను తీసుకెళ్లేందుకు వచ్చిన తల్లిందండ్రులు ఉపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ శైలజను వివరణ కోరగా.. తరగతులు నడుస్తుండటంతో వదల్లేదని తెలిపారు. మధ్యాహ్నం తర్వాత వదిలిపెట్టామని చెప్పారు.

సంక్షిప్తంగా..

రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి

కొడంగల్: రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ బల్‌రాంనాయక్, తహసీల్దార్ విజయ్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం వారు విస్తరణ పనులను పరిశీలించారు. సర్వే పూర్తిచేసి నిర్వాసితులకు పరిహారమందేల చూడాలని సూచించారు. పట్టణ ప్రజలు విస్తరణ పనులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీకాంత్‌రెడ్డి, సర్వేయర్ రమేశ్, సీనియర్ అసిస్టెంట్ అంజనేయులు,ఆర్‌ఐ రాఘవేందర్ పాల్గొన్నారు.

పోలీసు కళాజాత ఆధ్వర్యంలో అవగాహన

చౌడాపూర్: మండలంలోని మరికల్ గ్రామంలో శుక్రవారం మహబూబ్‌నగర్ పోలీసు కళాజాత ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాల నిర్మూలన, మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, లైంగిక వేధింపులు, ఆన్‌లైన్‌మోసాలు, సైబర్ నేరాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఎస్సై విక్రం మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాల్లోని పోలీసు సేవలను చేరువ చేయడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నవాబుపేట పోలీసు సిబ్బంది, మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్సై సుజాత, పోలీసు కళాజాత బృందం సభ్యులు రాములు, జగదీశ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

శామీర్‌పేట: రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలను శనివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్‌వీఎల్‌ఎన్ మూర్తి తెలిపారు. తూంకుంట పరిధిలోని శ్రీగాయత్రి క్షేత్రంలో శనివారం నుంచి మంగళవారం వరకు రాఘవేంద్రస్వామి 354వ ఆరాధనోత్సవాలను నిర్వహిస్తామన్నారు.శనివారం ధ్వజారోహణం, గోపూజ ఉంటాయన్నారు. ఆదివారం రాఘవేంద్రస్వామి అభిషేకం, సోమవారం ఫలపంచామృత అభిషేకం, తులసి అర్చన ఉంటాయన్నారు. మంగళవారం తులసి అచర్చన, కూచిపూడి, భరతనాట్య ప్రదర్శన, పల్లకి సేవ ఉంటాయని వెల్లడించారు.

18న శివ పార్వతుల కల్యాణం

తాండూరు రూరల్: వీరారెడ్డిపల్లి వీరభద్రేశ్వరుడి ఆలయ ఆవరణలో ఈ నెల 18న పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ పేర్కొంది. వాస్తుపూజ, హోమం, శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు.

క్రైం కార్నర్

గుంటుక కొడుతుండగా ఎద్దు మృత్యువాత



ఎద్దుపై పడి విలపిస్తున్న రైతు శివప్ప

బషీరాబాద్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): పర్వత్‌పల్లిలో దంతవద శివప్ప ఎద్దు గురువారం మృత్యువాత పడింది. పత్తి చేనులో గుంటక కొడుతుండగా ఒక్కసారిగా ఎద్దు కుప్పకూలింది. దీంతో రైతు శివప్ప ఎద్దుపై పడి రోదించాడు. రెండు ఎడ్లతో 3ఎకరాల్లో, కొంత కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నామని రైతు కుటుంబీకులు తెలిపారు. ఎద్దు విలువ రూ.50 వేలుంటుందని, ప్రభుత్వం సాయమందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పలు చోట్ల మేకల అపహరణ

చౌడాపూర్/దోమ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): కన్మన్ కాల్వ పరిధిలో గురువారం అర్ధరాత్రి మీదింటి శ్రీనివాసులు, చాకలి వీరప్ప, కర్నె అంజనేయులకు చెందిన మేక పిల్లలను దుండగులు అపహరించుకువెళ్లినట్లు రైతులు తెలిపారు. పొలాల వద్ద మేకలను ఎత్తుకపోయాని వాపోయారు. దోమ మండలం ఉదన్‌రావుపల్లిలో దుండగులు 15మేకలను అపహరించుకుపోయారు. నీరటి సాయిలు పొలం వద్ద కొట్టంలో మేకలను ఉంచగా రాత్రి దొంగలు 15మేకలను అపహరించారు. దీంతో తనకు రూ.1.2లక్షల నష్టం వాటిల్లిందని కాపరి వాపోయాడు. తరచూ అపహరణలు జరుగుతున్నా పోలీసులు దొంగలను పట్టుకోవడం లేదని గొర్ల కాపరులు చెబుతున్నారు.

దాడి చేసుకున్న రెండు వర్గాలపై కేసు

దోమ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని దిర్సంపల్లిలో ప్లాట్ విషయంలో పరస్పరం దాడిచేసుకున్న ఘటనలో రెండు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వసంత్‌జాదవ్ శుక్రవారం తెలిపారు. కృష్ణచారి అనే చేసిన లేఅవుట్‌లో శ్రీశైలం ఓ ప్లాట్‌ను కొన్నాడు. గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి కూడా ప్లాట్ కొన్నట్టు నోటరీ ఉండటంతో ఆయన ఇంటి పనులను ప్రారంభించాడు. గ్రామ పెద్దల పంచాయితీలో శ్రీశైలం, నర్సింహారెడ్డిల మధ్య మాటామాటా పెరిగి శ్రీశైలం కుటుంబీకులపై నర్సింహారెడ్డి అనుచరులు దాడిచేశారు. దీంతో శ్రీశైలం భార్య సంధ్యారాణి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. నర్సింహారెడ్డి, మరో ఆరుగురిపై కేసు నమోదైంది. అలాగే నర్సింహారెడ్డి ఫిర్యాదు మేరకు శ్రీశైలంపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సీఎంను కలిసిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు



సీఎం రేవంత్‌రెడ్డితో వెంకటయ్య

నవాబుపేట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని ఢిల్లీలో జరిగిన ధర్నాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో నెలకొన్న సమస్యలను వివరించినట్లు తెలిపారు. ఆయనతో పాటు బీసీ సంఘం నాయకులు శ్రీధర్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఏఎంసీ కమిటీ చైర్మన్



సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో కులకచర్ల నాయకులు

కులకచర్ల, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ ధర్నా సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కులకచర్ల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు కలిశారు. కులకచర్ల ప్రాంత సమస్యలను పరిగి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు నాయకులు తెలిపారు.

మెడిసిటీ సేవలను విస్తరింపజేస్తాం



మాట్లాడుతున్న సీఈఓ ఐనీష్ మర్చంట్

మేడ్చల్ టౌన్; ఆగస్టు8(ఆంధ్రజ్యోతి):పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు తమ సంస్థ వైద్య సేవలను మరింత విస్తరిస్తామని మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఈవో ఐనిష్ మర్చంట్ అన్నారు. మేడ్చల్‌లోని మెడిసిటీ ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న మెడినోవా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వాస్కులర్ సర్జరీ విభాగాన్ని శుక్రవారం ప్రారంభించారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు ఇకపై మేడ్చల్ ప్రాంత ప్రజలు హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. తక్కువ ఖర్చుతో స్థానికంగానే వైద్య సేవలందిస్తామని చెప్పారు. ప్రజలు సేవలను వినియోగించుకోవాలనికోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రొఫెసర్ శివరామకృష్ణ, డాక్టర్లు సత్యేంద్రనాథ్, సల్మాన్ పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు ఆలం మృతి



ఎండీ ఆలం(ఫైల్)

పరిగి,ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): పరిగికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎండీ ఆలంసాబ్(72) అనారోగ్యంతో శుక్రవారం మరణించారు.ఆయన మధ్యాహ్నం వాష్‌రూమ్‌కెళ్లి పడిపోగా కుటుంబీకులు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆలం 40ఏళ్లు ఉర్దూ, తెలుగు పత్రికలకు జర్నలిస్టుగా పనిచేశారు. 1985 నుంచి సియాసత్, ఇత్తేమద్, మున్సిఫ్, ఆంధ్రప్రభ, ప్రజాశక్తి, ప్రజాతంత్ర పత్రికల్లో పనిచేశారు. ఐజేయూ జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఆలంకు ఐదుగురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నాడు. ఆయన కొడుకు వాజిద్ న్యూస్ చానల్ రిపోర్టర్‌గా పనిచేస్తున్నారు. ఆలం అంత్యక్రియలు శుక్రవారం పరిగిలో ముగిశాయి. ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పి.చంద్రయ్య, వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు అంత్రక్రియాల్లో పాల్గొని సంతాపం తెలిపారు.

కేటీఆర్‌కు రాఖీలు కట్టిన లగచర్ల మహిళలు



కేటీఆర్‌కు రాఖీ కట్టిన గిరిజన మహిళలు

దుద్యాల, ఆగస్టు8(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు లగచర్ల, రోటిబండ, పులిచర్లకుంట తండాల మహిళలు రాఖీలుకట్టారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కేటీఆర్ నివాసానికి చేరుకొని రాఖీలు కట్టి ఆయనకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి అనే మహిళ మాట్లాడుతూ.. భూముల కోసం తన భర్తను, కుటుంబీకులను అరెస్టు చేసినప్పుడు కేటీఆర్ అండగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కోట్ల మహిపాల్, సురేశ్‌రాజ్, పాల్గొన్నారు.

కార్యాలయాల్లో రాఖీ వేడుకలు

మేడ్చల్ టౌన్: ప్రభుత్వ కార్యాలయాల్లో రాఖీ వేడుకలు జరుపుకున్నారు. మేడ్చల్ సీఐ సత్యనారాయణకు పట్టణ బీజేపీ అధ్యక్షురాలు శైలజహరినాథ్, కార్యకర్తలు రాఖీ కట్టారు.



సీఐకి రాఖీ కడుతున్న మహిళలు